## నేడు జేఎన్ఏఎఫ్‌యూలో జాతీయ సదస్సు



సదస్సు బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న దేవరాజు గౌడ్, విజయ్ డానియల్

ఖైరతాబాద్, డిసెంబర్ 9 : ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోని జవాహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ్ డానియల్‌తో కలిసి ఆవిష్కరించారు. తమ వద్ద శిక్షణ పొందిన వారిలో 50 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా, 15 మంది జూనియర్ సివిల్ జడ్జిలుగా నియమితులయ్యారన్నారు. ఈ సదసుసకు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్, ఓబీసీ జాతీయ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

**జనరల్ బాడీ మీటింగ్**

కేదార్‌నాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్ (TBC No. 451) వార్షిక సర్వసభ్య సమావేశం తేది. 17.12.2023న ఉ॥ 10.00 గం. నుండి మ॥ గం.12.30 ని॥ వరకు పక్క లోకల్ బ్యాంకేట్స్, 3వ అంతస్థు, హార్దిక్ క్రౌన్ బిల్డింగ్, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు పైన, హై-టెక్ సిటీ ప్రక్కన, హైదరాబాద్-33) జరుగుతుంది. సభ్యులందరూ సమావేశానికి హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

కె. శ్రీనివాసులు, ప్రెసిడెంట్
సెల్: 9848699161

IN THE COURT OF HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR.
O.S.NO. 1329 OF 2017

BETWEEN:
Smt.Dr.S.Anantha Lakshmi ...PLAINTIFF
AND
Sri.Kuravelly Srinivas Reddy & others ...DEFENDANTS

To,
1)Sri.Sunil Kumar Tatikonda,S/o.Sri.Kolli Bhaskara Rao, Aged about:49 years, Occ: Employee (DEFENDANT. No.3)
2) Kumari. Akshitha Tatikonda, D/o.Sri.Sunil Kumar Tatikonda, Aged about:16 years, Occ: Student, (Under the Guardianship of her father), Both are R/o. 232, Manchester Road, Mooroolbark VIC Australia 3138.Rep by its SPA Holder namely Shrikanth Sharma,S/o.late M.Tulasidas, R/o.Flat. No. 103,Shivas Residency, Bagh Amberpet, Hyd-13 (DEFENDANT. No.4)
3). Sri.Shrikanth Sharma,S/o.late M.Tulasidas, Aged about: 57, Occ: Business, R/o. Flat. No.103, Shivas Residency, Bagh Amberpet, Hyd-13 (SPA holder Of Proposed Defendant. No.3&4) (DEFENDANT. No.5) (The Defendant. No.3 to 5 added as parties to suit as per court order dt 15-03-2020 in I.A.No.577/ 2018- Implead petition)

Please take Notices by the above Defendant. No.3 to 5, as the Plaintiff filed suit for recovery of amount Rs.33,48,000/- along with interest against all the defendants in that the Defendant. No.3 to 5 avoiding summons & notices in the above suit & 1. As after filing vakalath by them. Then the court order public notice dt 23-11-2023 for yours appearance, by filing counters & written statement and the case is posted to 28.12.2023 at 10.30 A.M.otherwise court will be continue proceeding in the suit & 1.As and pass orders based on record/ documents available in the suit by the court.

(BY THE ORDER OF COURT)
Date: 09.12.2023 B.SREENATH (ADVOCATE)
Office: Flat No.103,H.No.16-2-836/53, Sree Virinchi Apartment, L.I.C. Colony, Saidabad, Hyderabad-59. (M) # 9246151647, 7660044255.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | :9182777710 | ఉప్పల్ | :9182777697 |
| అమీర్‌పేట్ | :9182777684 | సికింద్రాబాద్ | :9182777694 |
| చిక్కడపల్లి | :9182777709 | కంటోన్మెంట్ | :9182777695 |
| చార్మినార్ | :9182777275 | కుత్బుల్లాపూర్ | :9182777682 |
| రాజేంద్రనగర్ | :9182777210 | కూకట్‌పల్లి | :9182777681 |
| ఎల్.బి.నగర్ | :9182777707 | శేరిలింగంపల్లి | :9182777746 |
| మలక్‌పేట్ | :9182777693 | తార్నాక | :9182777697 |
| మహేశ్వరం | :9182777703 | మల్కాజ్‌గిరి | :9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857

# మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ■ సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళలు



జూబ్లీ బస్టాండ్‌లో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి, వెన్నెల



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సేవలను ప్రారంభిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో, డిసెంబర్ 9(నమస్తే తెలంగాణ): ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని శనివారం ప్రారంభించారు. దీంతో నగరంలోని దాదాపు 29 డిపోల పరిధిలో ఉన్న మొత్తం 2600 సిటీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. మధ్యాహ్నం 1.30 తర్వాత నుంచి నగర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకున్నట్లు ఆర్టీసీ బస్ కండక్టర్లు తెలిపారు. సికింద్రాబాద్ జూబ్లీబస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి ప్రారంభించారు.

■ జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెరిగిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా శనివారం నుంచే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, ఆర్డీవో రవికుమార్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వరప్రసాద్ జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ మహబూబ్‌పాషా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లాలో...**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శామీర్‌పేట్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాలను జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. 5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.

కొండాపూర్: రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి సేవల(పోస్టర్)ను కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో శనివారం ప్రారంభించారు.

# ఫిలింనగర్ జంట హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఆర్థిక లావాదేవీలే కారణం అని నిర్ధారణ
- పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు యత్నం
- సీసీ కెమెరాలతో నిందితుల గుర్తింపు



హత్యకు గురైన సయ్యద్ అహ్మద్ ఖాద్రీ, మిరాజ్ ఫాతిమా దంపతులు(ఫైల్)

బంజారాహిల్స్, డిసెంబర్ 9: తీసుకున్న అప్పును చెల్లించలేదన్న కక్షతో భార్యాభర్తలను హత్య చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను ఫిలింనగర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఫిలింనగర్ పీఎస్ పరిధిలోని సత్యకాలనీ పయనీర్ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న సయ్యద్ అహ్మద్ ఖాద్రీ(42) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. అతడి భార్య సయీదా మిరాజ్ ఫాతిమా(40) బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో ఆస్పత్రిలో డైటీషియన్‌గా పనిచేస్తుంటుంది. ముంబయి నుంచి వచ్చి నదీమ్ కాలనీలో మేకల వ్యాపారం నిర్వహిస్తున్న మహ్మద్ అఫ్జర్ షేక్(35) అనే వ్యక్తి మేకల పెంపకం మీద యూట్యూబ్‌లో వీడియోలు చేస్తుంటాడు. అతడి వీడియోలు చూసిన అహ్మద్ ఖాద్రీ తనకు నగర శివారులో పొలం ఉందని, అక్కడ మేకల ఫామ్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నానని పరిచయం చేసుకున్నాడు. దీంతో వారిద్దరి మధ్య స్నేహం కుదిరింది. మేకల ఫామ్ ఏర్పాటు చేసేందుకు తాను స్థలం ఇస్తానని, ఫామ్ ఏర్పాటుకోసం అవసరమయ్యే డబ్బులు అఫ్జర్‌షేక్ సమకూర్చాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఫామ్ ఏర్పాటు కోసం సుమారు రూ.20లక్షల దాకా ఖాద్రీ తీసుకున్నాడు. అయితే నెలలు గడిచినా ఫామ్ ఏర్పాటు చేయకపోవడంతో పాటు తనవద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో అతడిని చంపేయాలని అఫ్జర్ షేక్ నిర్ణయించుకున్నాడు. దీనికోసం ముంబయికి చెందిన సమీర్(30) అనే యువకుడితో పాటు మణికొండలో నివాసం ఉంటున్న సల్మాన్‌తో కలిసి ప్రణాళిక రూపొందించి గత నెల 28న అహ్మద్ ఖాద్రీని నదీం కాలనీలోని తమ మేకల ఫామ్‌కు పిలిపించి దారుణంగా హత్య చేశారు.

**పోలీసులకు చిక్కకుండా...**

అహ్మద్ ఖాద్రీని హత్య చేసిన నిందితులు పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేశారు. ఖాద్రీని హత్య చేసిన అనంతరం నదీమ్ కాలనీలోని చెరువు పక్కన భారీ గొయ్యి తీసి మృతదేహాన్ని పాతిపెట్టారు. మృతుడి సెల్‌ఫోన్‌ను తమవద్దే ఉంచుకుని గోల్కొండ తదితర ప్రాంతాల్లో తిరగడంతో పాటు మరుసటిరోజు మధ్యాహ్నం డ్యూటీలో ఉన్న ఖాద్రీ భార్య ఫాతిమాకు మెసేజీలు చేశారు. తాను బిజీగా ఉన్నానని, కాసేపట్లో ఇంటికి వెళ్తున్నానని భర్త పేరుతో వచ్చిన మెసేజీలు చూసిన ఫాతిమా సాయంత్రం 5.30 ప్రాంతంలో ఇంటికి వచ్చింది. అప్పటికే ఖాద్రీ వద్ద తీసుకున్న ఇంటి తాళంతో లోనికి వెళ్లిన ముగ్గురు దుండగులు ఫాతిమా ఇంట్లోకి రాగానే ఆమె మెడకు చున్నీ బిగించి దారుణంగా హత్య చేశారు. మృతదేహాన్ని ఓ మూలకు లాగేసి ఇంట్లోని బట్టల మూటలు మీద వేశారు. ఇంట్లోని గ్యాస్‌స్టవ్‌ను ఆన్‌చేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. ఎవరైనా వచ్చి లైట్ వేస్తే మంటలు చెలరేగి ఫాతిమా మృతదేహం కాలిపోతుందని భావించారు. ఖాద్రీ సెల్‌ఫోన్‌ను రెండ్రోజుల పాటు వాడి చెరువులో పారేశారు.

**పట్టించిన సీసీ కెమెరాలు...**

ఇదిలా ఉండగా తమ చెల్లెలు ఫాతిమా ఫోన్ ఎత్తకపోవడంతో గత నెల 30న ఉదయాన్నే ఆమె ఇంటికి వెళ్లిన అక్కతో పాటు ఇతర కుటుంబసభ్యులు లోనికి వెళ్లి చూడగా ఆమె మృతదేహం కనిపించింది. గ్యాస్ స్టవ్ నుంచి గ్యాస్ లీక్ చేసినట్లు గుర్తించారు. దీంతో ఆమెను ఖాద్రీ హత్య చేసి ఉంటాడని భావించి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజీలను, సెల్‌ఫోన్ కాల్ లిస్ట్‌ను సేకరించారు.మరింత లోతుగా దర్యాప్తు చేయడంతో జంట హత్యల విషయం బయటకు వచ్చింది. ఈ మేరకు నిందితులు అఫ్జర్, సమీర్, సల్మాన్‌లను అరెస్ట్ చేసిన ఫిలింనగర్ పోలీసులు నదీమ్ కాలనీలోని చెరువు పక్కన పాతిపెట్టిన అహ్మద్ ఖాద్రీ మృతదేహాన్ని శనివారం వెలికితీసి పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. జంట హత్యల కేసును చాకచక్యంగా ఛేదించిన ఫిలింనగర్ పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

## ఎన్‌ఆర్ఐపై దాడి 1200 యూరోలు దోపిడీ

వెంగళరావునగర్, డిసెంబర్ 9: ఎన్‌ఆర్‌ఐపై దాడి చేసి విదేశీ కరెన్సీని దోచుకున్న ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ప్రవాస భారతీయుడు సాబిడి సిల్వా బెల్జియం దేశంలో చాక్లెట్ కంపెనీలో ఉద్యోగి. మూడు వారాల క్రితం బెల్జియం నుంచి ఇండియాకు చేరుకున్నాడు. తన సోదరుడు ఆరోన్ తనకు ఇష్టమైన సీఎం రేవంత్ రెడ్డిను కలిసి రావాలని చెప్పడంతో శుక్రవారం రైల్లో గోవా నుంచి సికింద్రాబాద్ చేరుకున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద సాయంత్రం వరకు వేచి చూశాడు. కలిసే అవకాశం దొరకకపోవడంతో శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యాడు. జూబ్లీహిల్స్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. తన వద్ద ఇండియన్ కరెన్సీ లేదని..యూరో కరెన్సీ మార్పిడి చేయాల్సి ఉందని ఆటో డ్రైవర్‌కు చెప్పాడు. దీంతో ఆటో డ్రైవర్ తన స్నేహితులను రాత్రి 11 గంటల సమయంలో నిర్మానుష్య ప్రాంతమైన యూసుఫ్‌గూడ జానకమ్మ తోట వద్దకు పిలిపించాడు. ఆటో డ్రైవర్ తో పాటు..అతడి ఇద్దరు మిత్రులు ఎన్‌ఆర్‌ఐ సాబిడిసిల్వా పై దాడి చేశారు. అతడి వద్ద ఉన్న 1200 యూరో కరెన్సీ,ల్యాప్‌టాప్,మొబైల్ ఫోన్ ను లాక్కున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

బంజారాహిల్స్,డిసెంబర్ 9: డ్రగ్స్ విక్రయిస్తున్న ఏడుగురు నిందితులను ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గోల్కొండ సమీపంలోని డైమండ్ హిల్స్ కాలనీకి చెందిన సయ్యద్ ముజఫర్ అలీ, సబ్జా కాలనీకి చెందిన అబుబాకర్ బిన్ అబ్దుల్ అజీజ్, టోలీచౌకికి చెందిన మహ్మద్ ఖాసిమ్ తదితరులు కొంతకాలంగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డారు. డబ్బుల కోసం తామే డ్రగ్స్ విక్రయించాలని నిర్ణయించుకున్న నిందితులు తమ స్నేహితులు సయ్యద్ ముర్తుజా , ముబాషిర్ ఖాన్, నితిన్ గౌడ్, పూనమ్ కుమారి తదితరులతో కలిసి ప్రణాళిక వేసుకున్నారు. ఏపీలోని అరకుకు వెళ్లిన మహ్మద్ ఖాసిమ్ హాషిశ్ అయిల్ కొనుగోలు చేసి తీసుకువచ్చాడు. మరో స్నేహితుడు ముర్తుజా అలీ ముంబాయి వెళ్లి చరస్ కొనుగోలు చేశాడు. వారిద్దరూ ఇటీవల నగరానికి వచ్చి స్నేహితులతో కలిసి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. శుక్రవారం రాత్రి షేక్‌పేట ప్రధాన రహదారిపై ఉన్న డీ మార్ట్ సమీపంలో డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా ఫిలింనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులవద్దనుంచి 70 గ్రాముల చరస్, 310 మిల్లీలీటర్ల హాషిశ్ ఆయిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బడుగులకు మంత్రి పదవి ఇవ్వాలి

ఖైరతాబాద్, డిసెంబర్ 9: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కేబినెట్‌లో బడుగులకు మంత్రి పదవీ ఇవ్వాలని తెలంగాణ మాల సంఘాల ఫోరం అధ్యక్షుడు బాలకృష్ణ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సీ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు రాజవస్తాద్, జాతీయ మాలల ఐక్య వేదిక అధ్యక్షుడు కరణం కిషన్‌తో కలిసి మాట్లాడారు. గెలుపొందిన దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవీ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఫోరం మహిళా అధ్యక్షురాలు సరోజ, నాయకులు బిట్ల వెంకటేశ్వర్లు, రఘురాం, సుధీర్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.